# Telugu Association of San Antonio (TASA)

## Telugu Vaartha — April 2005

In this Issue:


Report on Sankranthi-2005

Essay on Ugadi

Report on 14th Texas Telugu Sahitya Sadassu

Heartburn - Is it a real problem ? Doctor's Column.


### ముందుమాట

శానాన్టోనియో తెలుగువారందరికీ తాసా తరఫున శ్రీ పార్థివ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. మన సంస్కృతి, మన భాష మన పిల్లలకు తెలియచేయాలనే ఉద్దేశంతో మేము మన తాసా కార్యక్రమాలలో పిల్లలను ప్రత్యేకముగా ప్రోత్సహించే అంశాలు ప్రవేశ పెడుతున్నాము. సంక్రాంతి కార్యక్రమములో నిర్యహించిన పిల్లల పద్యాల శ్లోకాల పోటీలు, తెలుగు పద విజ్ఞాన పోటీలు అందరినీ ఆకర్షించాయి. గతంలో కొన్ని సార్లు తెలుగు బడి నిర్వహించటానికి ప్రయత్నాలు చేసాము. మళ్ళీ ఈ ఎండాకాలం సెలవులలొ తెలుగు బడి నిర్వహించటానికి మేము ప్రయత్నము చేస్తున్నాము. మీ పిల్లలను ఈ తెలుగు బడికి పంపాలన్నా లేక మీరు తెలుగు నేర్పటానికి సాయం చేస్తానన్నా మా తాసా కార్యవర్గ సభ్యులను సంప్రదించండి. ఉగాది నాడు మీకు ఈ తెలుగు బడి విశేషాలు తెలుపుతాము. మొదటి సారిగా ఈ తెలుగు వార్తలో మన ఊళ్ళో ...కాదులెండి ... మన నగరంలోని సాహితీప్రియులు రాసిన కవిత, వ్యాసం ప్రచురిస్తున్నాము. ఉగాది పండుగ గురించి మహేష్ వ్రాసిన వ్యాసం మీకందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాము. మీరు వ్రాసిన కవిత లేక వ్యాసం మాకు పంపితే రాబోయే సంచికలో ప్రచురిస్తాము లేదా మన వెబ్ సైట్ లో ప్రచురిస్తాము. మార్చి నెలలో జరిగిన 14వ టెక్సాస్ తెలుగు సాహిత్య సదస్సు విశేషాలు ఈ సంచికలో చదవండి. తాసా కార్యక్రమాలన్నిటికీ మీ అందరి ప్రోత్సాహము, అండదండలు ఉండాలని తాసా కార్యవర్గము కోరిక. కార్యక్రమ విషయాలలో కాని, ఈ వార్త పత్రిక విషయములో కాని మీరు ఏమైనా సలహాలు ఇవ్వదలుచుకుంటే ఎవరైనా తాసా కార్యవర్గ సభ్యులని సంప్రదించండి. రాబోయే క్రొత్త సంవత్సరములో అన్ని శుభాలు జరగాలనీ, లోకం సుభిక్షంగా, శాంతి ప్రదంగా ఉండాలనీ ఆశిద్దాము.




### ధన్యవాదాలు

తాసా నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రామానికీ అడగంగానే ముందుకొచ్చి ఉత్సాహంగా సహాయం చేస్తున్న సభ్యులకు మా కృతజ్ఞతలు. ఎంతో శ్రమ తీసుకుని కమ్మని వంటలతో ప్రతి కార్యక్రమానికి విందు భోజనాలు అందిస్తున్న తెలుగింటి ఆడపడుచులందరికీ మా ప్రత్యేక ధన్యవాదాలు.

### వచ్చింది ఉగాది

–శ్రీలత వర్మ

1.
కనుబొమ్మల కాంతులలోనే
కనులారా వెదజల్లే
ఎదపొంగే ఝల్లులతో
వచ్చింది ఉగాది
తెచ్చింది ప్రశాంతిని

2.
నూపుర ఝంకారమే
నాదంగా పాడుతూ
రాగాల లాహిరిలో
ఊయలలే ఊగుతూ
వచ్చింది ఉగాది
తెచ్చింది ప్రశాంతిని

3.
పాదాల పారాణినే
పృధ్విపై పవళింప
పరవశించే ఊహాలతో
పల్లకిలో ఊరేగుతూ
వచ్చింది ఉగాది
తెచ్చింది ప్రశాంతిని

4.
ఆకాశ వీధులలో
అలరించే వెన్నెలగా
మన్మధుని మరిపించే
సౌందర్య ఋతువుగా
వచ్చింది ఉగాది
తెచ్చింది ప్రశాంతిని

**This Newsletter is partly sponsored by: SA *Dream* Homes, LLC., and Raj Goud and Family.**

# Telugu Association of San Antonio (TASA)

శానాన్టోనియో తెలుగుసంఘ
కార్యవర్గ సభ్యులు



**Contact Information for Executive Committee**

**President**

Raj Goud (690-9966)

**Vice President**

Venkatesh Adivi (408-1888)

**Treasurer:** Sreeram Padala (541-9414)

**Secretaries:**

Murthy Patamalla (497-1333); Madhavrao Govindaraju (690-3826);

**EC Members:**

Ravi Botla (493-4390); Rajeshwar Rao Tekmal (372-9452): Saikumar Pothana (240-1599); Srinivas Reddy Naini (497-5666); Chandrasekhar Reddy Meka (273-1982).

## TASA Sankranthi Program

TASA celebrated Sankranthi on a grand scale on January 29. This year we have introduced a number of new items such as Telugu vocabulary contest, padyalu/slokalu and fancy dress competitions for children. This program was enjoyed by one and all. Pongal competition for adults was also held during our Sankranthi Cultural program. We had a record number of participations from our children (58) this time in our cultural program. We have also introduced the presentation of formal awards to winners of all competitions as well as presentation of a memento to all participating children and hope to continue this tradition in all our future programs. The Following is the list of all winners in various competitions. TASA would like thank UTSA students Kalpana Chava and Sneha Banreddi for their participation and Usha Avula for serving as a Master of ceremonies. We also appreciate the assistance of Sri. Lakshminarasimha Chary the outgoing chief priest of Hindu Temple of San Antonio for presenting the awards to all winners and we thank all the judges in selecting the winners.

Fancy Dress Competition: Number of participants 21 Winners:
Group 1 (Ages below 5):
First Place: Aditya Mummadi/Aneesh Padala
Second Place: Swapanthi Surampudi/Manusuri Kalkonda
Group 2 (Ages 6-10)
First Place: Pavan Patamalla
Second Place: Deepthi Surampudi
Group 3 (Above 10):
First Place: Aditya/Sidharth Gosala
Second Place: Vinay Reddy
Telugu Vocabulary Contest: Number of participants 13
Winners:
Group 1 (Ages below 10)
First Place: Nishchala Naini
Second Place: Adithya Mummadi/Shivakruthi Kalakonda
Group 3 (Ages above 10):
First Place: Neela Thangada; Second Place: Siddharth Gosala

Winners of Telugu Payaalu/Slokalu competitions, Sankranthi-2005:
Number of participants 9
Group 1 (Ages below 10):
First Place: Amuktha Karla
Second Place: Gopinath Thangada/Deepthi Surampudi
Group 2 (Ages above 10)
First Place: Seshidar Rao Tekmal
Second Place: Sidharth Gosala

Rangavalli Competition winners are Latha Kalakonda (1st place) and Jyothi Rao Tekmal (2nd place). Winners of Sweet and Hot pongal are Jyothi Rao Tekmal (1st place), Swapna Reddy Naini (2nd place), Sujatha Saikumar (1st place) and Jyothi Rao Tekmal (2nd place) respectively.

# శానాన్టోనియో తెలుగు సంఘము

**ఉగాది ఎందుకు ?** ప్రొఫెసర్ మహేష్ శనగల, శాన్ ఆంటోనియో

ఉగాది నాడు టైంస్ స్క్వేర్లో తెలుగు వారు గుంపులు గుంపులుగా గుమిగూడరు. చైత్ర మాసానికి క్షణాలు ఒక్కటొక్కటి కౌంట్ డౌన్ చెయ్యరు, అర్ధ రాత్రి షాంపేన్ బాటిల్స్ గట గటా లాగించెయ్యరు, పిచ్చి కేకలతో గలాటా చెయ్యరు. ప్రతి ఏడూ చైత్ర శుద్ధ పాడ్యమి రోజున చంద్రుడు కన్యా రాశిలో చిత్తా నక్షత్రాన్ని తాకిన ఉదయాన పూజలు చేస్తూ, వేప పువ్వు, బెల్లం, పచ్చి మామిడి కలగలిపిన ఉగాది పచ్చడి తింటూ, జీవితంలోని తీపి, చేదు, పులుపుల కలయికను నోరారా ఆస్వాదిస్తూ, పంచాంగ శ్రవణం వింటూ, ఉగాది పురుషుని గుణ గణాలు నెమరు వేసుకుంటూ మరో క్రొత్త వసంతాన్ని ఆహ్వానిస్తూ నూతన చాంద్రమాన సంవత్సరాన్ని మొదలుపెడుతుంటాం ఉన్న అరవై పేర్లలో ఒక క్రొత్త పేరుతో.

- ఉగాది మరో పండుగేనా లేక ఇందులో మరింత లోతైన అర్ధం దాగి ఉందా? మనం చెప్పుకునే కథలకు మించి ఇంకేమైనా ఉందా?
- అసలు నూతన సంవత్సర వేడుకలు ఎందుకు జరుపుకోవాలి?
- ఉగాదిని సంవత్సరాది అని ఎందుకు అనరు?
- కాలం అనంతంగా అలా సాగిపోతుంటే తప్పేముంది? సంవత్సరానికి మొదలు, అంతం ఎందుకు?
- సంవత్సరానికి అంకెలు కాక పేర్లు పెట్టడం దేనికి? అందులోనూ కేవలం అరవై పేర్లు మాత్రమే ఎందుకున్నాయి?
- రోజంతా క్రమం తప్పక వెలిగి పోయే దినకరుడిని (సౌరమానాన్ని) వదిలి రాత్రిళ్ళు వచ్చి పోయే చంద్రుడిని (చాంద్రమానాన్ని) అనుసరించడం ఎందుకు?
- ఏ షాంపేనో, వైనో, విస్కీనో, కనీసం కోక్ అయినా కాకుండా ఎంత సింబాలిజం అయినా వేప పువ్వులు, బెల్లం ముక్కలు, మామిడి పిందెలు కలిపి తినడం అంత ముఖ్యమా?

**ఉగాది, కాల గమనం:** మొదటగా కాలం గురించి చెప్పుకుందాం. సంగీతంలో ఏ పాటైనా ఒకటే ధోరణలో లయ, గతి, శృతి, ఛందస్సు, మొదలు చివర ఏమీ లేక అంతులేకుండా సాగుతుంటే అర్ధం, భావం, శ్రావ్యత ఉండవు కదా ! కాలం సంగీతం వంటిది. కాలాన్ని అర్ధం చేసుకోవడానికి, కాలంలో సక్రమంగా జీవించడానికి కూడా ఒక ఛందస్సు, కామాలు, ప్రశ్నార్ధకాలు, సెమీకోలనులు వగైరా అవసరం. ప్రతి వాక్యానికి, ప్రతి అధ్యాయానికి, ప్రతి పుస్తకానికి ఒక మొదలు ఉన్నట్లే ప్రతి రుతుక్రమం మొదలయ్యేది చెట్లు చిగురించే వసంతంతో. మనమే కాదు, పక్షులు కూడా ఉగాది జరుపుకుంటాయి. కాలం మెలికలు తిరుగుతూ నడిచే నదీ ప్రవాహం లాంటిది. అది అనంతమైన మహా సముద్రమైతే దిక్కులు తోచవు మరి. అందుకే ఉగాది ఒక ముఖ్యమైన ఆరంభం.

**ఉగాది, కాల పురుషుడు:** సౌర మాన పద్ధతిలో, ఆంగ్ల కాలెండరులో సంవత్సరాలకు అంకెలు వేస్తారు: 325, 1920, 2005, వగైరా. ఈ పద్ధతి కాలాన్ని ఒక అంతులేని సరళ రేఖలా ఊహిస్తుంది. ఈ పద్ధతిలో ఒక సంవత్సరం కేవలం జీవితంలో ఒక్క సారే వస్తుంది. తాత్వికుడు మిర్సీ ఎలియాడ్ ఏమన్నారంటే, ఈ పద్ధతిలో చరిత్ర మనిషిని అధిగమిస్తుంది. చరిత్ర ముందు మనిషి అల్పం అనే భావనని అధికం చేస్తుంది. తద్వారా మనిషిలో ఒక నిరర్ధకత్వం, అంతులేని జీవన దాహం మొదలవుతుందని, కాలమనే సరళ రేఖలో మనమందరం కేవలం చిన్న చుక్కల మనే భావాన్ని నూరి పోస్తుంది. ఈ అల్పత్వ భావననే **Jean-Paul Satre** వంటి అస్థిత్వవాదులు శూన్యత్వం, **nausea** అన్నారు. నిజానికి సంఖ్యల్లో మొదలు ఉండవచ్చేమో గానీ అంతం ఉండదు. ఈ ప్రమాదకరమైన పరిణామాలని నివారించటానికి తెలుగు పద్ధతిలో, ఇతర ప్రాచీన సమాజాలలో సంవత్సరాలకు పేర్లు పెట్టే వారు. మనిషికి, దేవుడికి, జీవాలకి అంకెలు పెడితే పోయేది మానవత్వం, దైవత్వం, అర్ధం. ఉదాహరణకి, "దేవుడు నంబరు 1" అన్న పేరుకి, "గణనాధుడు " అన్న దానికి చాలా తేడా వుంది. అలానే మీ అమ్మాయికి "నంబరు 3090" అని పెట్టిన పేరుకి, సుగుణ అన్న పేరుకి కూడా చాలా తేడా వుంది. కాలం జవ జీవం లేని నిర్జీవ సంఖ్య కాదు. మన సంస్కృతిలో కాలానికి జీవం ఉంది. మన సంస్కృతిలో కాలానికి అర్ధం, కథ, గుణ గణాలు, జీవితం, గమనం, లయ కూడా ఉన్నాయని గుర్తించారు. కాబట్టే ఉగాది పురుషుడిని సృష్టించారు పెద్దలు. ఒక్కొక్క జీవన కాలంలో ఒకే పేరు గల సంవత్సరం రెండు సార్లు రావచ్చు. పాశ్చాత్య పద్ధతిలో నూతన సంవత్సరం కేవలం ఒక వేడుక. ఉగాది నిజంగానే కాలాన్ని సృష్టించే ఒక "యుగాది". అది కేవలం క్రొత్త సంవత్సరమే కాదు, ఉగాది సరి క్రొత్తయుగానికి నాంది. లేకుంటే మన పెద్దలు ఈ పండుగని సంవత్సరాది అని పిలిచి ఉండే వాళ్ళు. ఆయా సమాజాలలో కాలం ఒక శంఖావర్తమైన వృత్తం. కాలం తిరిగి వస్తుంది. మానవ సహజ ఆందోళనలను తగ్గిస్తుంది.

(తరువాత పేజీలో)

# Telugu Association of San Antonio (TASA)

వైద్యుల సూచనలు



Doctor's Advise Corner

**Final word:**

Please do not ignore long term heartburn and seek prompt medical advice.

**<u>Heartburn: Is It A Real Problem?</u>**

**<u>Ravi Botla, MD, FACG</u>**

**What is heartburn?** It is a feeling of burning discomfort behind the breastbone that moves up towards the neck and throat. Some people will experience a bitter or sour taste in the back of the throat.

**How common is it?** Occasional heartburn is extremely common and most of us will experience it at one time or another. It may not have long term problems. Frequent heartburn i.e. more than two times a week for more than 6 weeks, is also common and associated with a more severe problem known as **Gastroesophageal Reflux Disease (GERD)**. Sometimes acid reflux also feels like chest pain, adult onset asthma, hoarseness of voice and chronic laryngitis.

**What causes it ?** Loose valve at the bottom of the esophagus (hiatal hernia, pregnancy, medications i.e. birth control pills, procardia etc.,), high acid secretion in the stomach (alcohol, smoking, spicy foods, excess coffee), high intra-abdominal pressure (obesity and pregnancy) or decreased clearance of acid from the esophagus (elderly).

**Is it really a big deal?** Yes. Long term untreated acid reflux may result in the narrowing of the esophagus (esophageal stricture), swallowing difficulties, and development of pre-cancerous and cancerous lesions. Esophageal cancer is 30 times more common in patients with GERD.

**What are the treatments for GERD ? Life style modifications:**

- Raise the head of the bed 6-10 inches (Your spouse may leave you)
- Avoid lying down for 2 hours after eating
- Avoid tight clothing
- Avoid fats, chocolates, peppermints, citrus juice, tomato juice, pepper and spicy foods
- Stop smoking and excess alcohol intake

**Medications:**

**Over the counter medicines**: Mylanta, Maalox, Pepcid, Pepcid-AC, Zantac, Prilosec

**It is happening too often. What should I do?** You need to see a gastroenterologist if you are taking over the counter medications for more than 6 months and life style modifications are not helping. There are several other options available i.e., prescription strength medications, newer endoscopic procedures to tighten the esophageal valve and surgical procedures.



The devastation caused by the Tsunami in India and South East Asia mobilized a world-wide relief effort. TASA raised $1501 and donated the proceedings to the International Red Cross Tsunami Relief Fund. A check has been given to the representatives from the Red Cross on March 19. TASA thanks all the donors who contributed to this humanitarian cause. Please remember that all contributions to TASA are tax-deductible.

**TELUGU ASSOCIATION OF SAN ANTONIO WELCOMES YOU ALL TO**

**Sri Parthiva Nama Samvatsara Ugadi Celebrations**

**ON April 9, 2005 (Saturday) @ Mahalakshmi Hall, HTSA, Hindu Temple of San Antonio**

**18518 Bandera Road (Highway 16 N), San Antonio, TX 78023**

**Time: 5.30 – 9:30 PM**

**Membership Renewals and New Member Registration starts at 5.30 PM**

**Delicious Dinner starts at 6.30 PM - Cultural Program PROMPTLY starts at 7.30 PM.**

SPECIAL ATTRACTIONS: **Naadu-Nedu – Dance medley of old and new Telugu Movie songs**; **Parakaya Pravesam** - A skit by our young and adult members; **Ek Din Ka Sultan** – A popular Telugu Comedy Play; **Panchanga Shravanam** by Sri Ramalinga Sastry (New Priest)

Bring Your Family and Friends and Please Come On-Time
**Enjoy Ugadi Program on Ugadi Day with Ugadi Patchadi**
"It's time to renew your TASA membership!" Please bring your TASA Membership card for renewal.

**Life Membership: $300.00; Membership Rates: $30 per family, $15 for individuals, $5 for students with ID**

**This program and Dinner are FREE with TASA Membership!!!**


San Antonio
*Dream* **Homes, LLC**

***fulfilling dreams, one family at a time!***

**Invest in Real Estate just using your ok to decent Credit**

- No Out of Pocket Expenses
- Upfront Cash & Residual Income
- Very Successful Business Plan with Great Track Record

*I am happy to say that I earned $10,000 by investing with SA DreamHomes, LLC., in just March 2005 alone, I acquired two properties that can earn me residual income and more over will cash out double that amount at the time of closing. The amazing fact is, I had zero out of pocket expenses. I truly thank SA DreamHomes, LLC., and its owner, Shravan Parsi.* - Zack Taylor (210 275 3558)

*Having been an insurance broker for 9 years, I always thought of investing in Real Estate. By joint venturing with SA DreamHomes, LLC., I acquired my first property with zero down, earned $5000 upfront cash along with monthly residual income. I can't wait to cash out market appreciation on this home. I recommend this opportunity whole heartedly.* - Glen Johnson (210 364 5664)
For investment details and business plan, please contact **Shravan 210 744 9666**

**SA *Dream* Homes, LLC., also builds best CUSTOM HOMES, please call in for an appointment or to drive by the homes under construction.**

# శానాన్టోనియో తెలుగు సంఘము

**ఉగాది, కాలామృతం:**

మరి అరవై పేర్లు ఎందుకు పెట్టారు? డెబై లేదా వెయ్యి ఎందుకు పెట్టలేదు? నారద సంసారం కథ అందరికీ తెలిసిందే. బ్రహ్మచారి అయిన నారదుని అరవై మంది పిల్లల పేర్లు సంవత్సరాలకి పెట్టటం అన్న కథ మనకు సుపరిచితమే. కానీ దానిలో అంతరార్థం ఏమిటి? దీనికి ఒక వివరణ ఏమిటంటే, చాలా ప్రాచీన సమాజాలలో అరవై సంవత్సరాల కొలత సామాన్యం. అరవై అన్న సంఖ్య ఈ సమాజాలలో చాలా తారస పడుతుంది. షష్టి పూర్తి అంటే అరవై ఏళ్ళు. ఘడియకు విఘడియలు అరవై. గంటకు నిమిషాలు అరవై ...చెనాలో, ప్రాచీన గ్రీసులో అరవైని తత్విక సంఖ్యగా పరిగణన చేసేవారు. జ్యోతిష్యంలో గ్రహ దశల పరిమితి రెండు అరవై లు. ఈ విధంగా అరవై కి ఒక సాంస్కృతిక అర్థం ఉంది. అరవై పేర్లు అయిన తరువాత మరలా అవే అరవై పేర్లు తిరిగి మొదలౌతాయి. ప్రతి ఉగాదికి మన పద్ధతుల ద్వారా కాలాన్ని తిరిగి సృష్టిస్తాం, ఉగాది పురుషుడికి జీవం పోస్తాం. ఈ విధంగా మానవ స్మృతి, జ్ఞాపక శక్తి, అలిఖిత మౌఖిక చరిత్ర ముఖ్యం అవుతాయి, పరిమిత మానవ జీవనానికి ప్రత్యేకమైన అమృతార్థాన్ని ఇస్తాయి. ఏదయినా ఒక కథ రూపంలో చెపితే హృదయానికి హత్తుకుంటుంది. కాబట్టి ప్రతి సత్యాన్ని అర్థవంతమైన కథగా మన పూర్వీకులు అందంగా, రసవత్తరంగా చెప్పారు. ఇవే విషయాలని ప్రముఖ రచయిత మిర్సీ ఎలియాడ్ వేర్వేరు పరిశోధనా గ్రంథాలలో వివరంగా విశదీకరించారు.

**ఉగాది, కాలనిర్ణయం**

మరి మన వాళ్ళు సౌరమాన సంవత్సరాన్ని కాక చాంద్రమాన కాలెండర్ ఎందుకు వాడుతుంటారు? శాస్త్రీయంగా మనకు తెలిసిన విషయం ఏమిటంటే, మన శరీరాలు, మనస్సుల మీద సూర్యుని కన్నా చంద్రుని ప్రభావం చాలా ఎక్కువ. సముద్రం ఆటు పోట్లు, స్త్రీ రుతుక్రమాలు, మరెన్నో జతులు గతులు చంద్రుని గమనం మీద ఆధారపడి ఉంటాయి. ఆదిత్యుడు సంవత్సరానికి పన్నెండు రాశులలో సంచరిస్తే, చంద్రుడు ఆ రాశులన్నీ ఒక నెల రోజుల్లోనే చుట్టుకొస్తాడు. అందువల్లే ముహూర్తాలు చంద్రమాన పద్ధతిలో నిర్ణయిస్తారు. మరొక విధంగా చెప్పాలంటే సూర్యుడు గడియారంలో గంటల ముల్లు వంటి వాడు, చంద్రుడు నిమిషాల ముల్లు వంటి వాడు. సూర్యుడు వసంతాన్ని తెచ్చినప్పటికీ ఉగాది ముహూర్తం మాత్రం చంద్రమాన పద్ధతిలో నిర్ణయించబడుతుంది. మామూలుగా ఉగాది పచ్చడి జీవితంలో ఒడిదుడుకులకు అద్దం పడుతుందంటారు. కానీ, దానిలో మరొక అంతరార్థం ఉంది. వసంతం రాగానే వేప చెట్లు చిగురిస్తాయి. అప్పుడే కోతకు వచ్చిన చెరుకు గడల నుండి చేసిన బెల్లం వంటింటికి చేరుతుంది. వేసవిలో పండబోయే మామిడి కాయలు అప్పుడే అందుబాటులోకి వస్తాయి. కేవలం వసంతం మాత్రమే తెచ్చే వేప పువ్వులు, చెరుకు బెల్లం, మామిడి కాయలు వగైరా తినడం ద్వారా మనం ప్రకృతి లయలతో సుసంబద్ధమైన ఒక సంబంధాన్ని ఏర్పరచుకుంటాం. We are what we eat అనే నానుడిని బట్టి, వసంత ధాతువుల్ని భుజించిన మన తనువు మనువు వసంతమే అవుతాయి. ఈ విధంగా బాహ్యాంతరారోగ్యాలకు ఎన్నో విధాలుగా మేలు చేకూరుతుంది.

**ఇక పార్థివ నామ సంవత్సర ఉగాదిని, ఆనందంగా, వేడుకగా, అర్థ వంతంగా జరుపుకుందాం.**

## టెక్సాస్ తెలుగు సాహిత్య సదస్సు – నివేదిక

తానా ఆధ్వర్యములో పదునాలగవ టెక్సాస్ తెలుగు సాహిత్య సదస్సు మన శానాన్టోనియోలో విజయవంతంగా జరిగింది. మార్చి 19 నాడు జరిగిన ఈ సదస్సులో దాదాపు 50 మంది సాహిత్యాభిమానులు హ్యూస్టన్, ఆస్టిన్, శానాన్టోనియో నుండి పాల్గొన్నారు. చక్కని విందుభోజనము తరువాత కార్యక్రము మొదలయింది. రాజ్ గౌడ్ తానా తరుపున సదస్సుకు విచ్చేసిన వారిని ఆహ్వానించారు. కార్యక్రమము మొదట్లో చెరువు నారాయణ శాస్త్రి, మహేశ్ శనగల, తుమ్మల కుటుంబ రావుగారు ప్రసంగించారు. శాస్త్రి విష్ణు సహస్ర నామము నుండి మరియు అనేక వేద, పురాణాలనుండి తీసుకున్న ఉదాహరణలతో కవి లక్షణాలను విశదీకరించారు. మహేశ్ జ్యోతిష్య శాస్త్రము వాస్తు శాస్త్రములకు కల సంబంధాన్ని వివరించారు. తన జ్యోతిష్య వాస్తు శాస్త్ర పరిజ్ఞానముతో మహేశ్ మనిషి జీవన విధానములో ఈ రెండు శాస్త్రాలు ఎలా తోడ్పడుతాయో వివరించారు. కుటుంబరావుగారు భాషా ప్రశంస అనే అంశం తీసుకుని తెలుగు భాషలోని తీయదనాన్ని సభికులకు అందించారు. సత్యం మందపాటి, వంగూరి చిట్టెంరాజు చదివిన వారి స్వీయ రచనలు అందరినీ ఆనందింపచేసాయి. మందపాటి ఒక తెలుగు క్విజ్, క్రాస్ వర్డ్ పజిల్ నిర్వహించారు. హ్యూస్టన్ నుండి వచ్చిన ఉమ వారి భర్తతో కలిసి పాడిన అన్నమయ్య కీర్తన అందరినీ మైమరిపించింది. ఇరషాద్ జేమ్స్ తమ తెలుగు హాస్య ప్రసంగంతో అందరినీ ఆనందింపచేసారు. మాధవరావు వందనసమర్పణతో కార్యక్రమము పూర్తయింది. ఈ కార్యక్రమానికి వంగూరి ఫౌండేషన్ వారు ఆర్థిక సహాయము చేసారు. పదిహేనవ సదస్సు టెంపిల్ , టెక్సాస్ లో జరుగుతుంది.

PLEASE VISIT OUR WEBSITE: WWW.TASATEXAS.ORG